గుండె జబ్బు పిల్లల కోసం నిధుల సేకరణ

- ఆటోక్రాస్ ఛాంపియన్ షిప్ నిర్వహణ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

పుట్టుకతో వచ్చే గుండె జబ్బులతో బాధపడుతున్న పిల్లలకు సహాయం చేయడానికి ఆపరేషన్ థియేటర్ ఏర్పాటు కోసం నిధులను సేకరించ డానికి, నగరంలో ఆటోక్రాస్ ఛాంపియన్‌షిప్ నిర్వహించనున్నారు. రోటరీ క్లబ్ ఆఫ్ లేక్ డిస్ట్రిక్ట్ మొయినాబాద్ తొలిసారిగా ఇండియన్ నేషనల్ ఆటోక్రాస్ ఛాంపియన్‌షిప్‌ను తలపెట్టింది. ఆటోక్రాస్ అనేది ముందుగా నిర్ణయించిన ఒక గమ్యస్థానానికి చేరుకోవడానికి ఒక రకమైన రేసు. పాల్గొ నేవారు ముందుగా నిర్ణయించిన అడ్డంకులను దాటి వీలైనంత వేగంగా దాన్ని పూర్తి చేయాలి. ఇది సమయానికి ఎదురొడ్డి పోటీపడే పోటీ, ఈ ఫార్మాట్‌తో డ్రైవర్ నైపుణ్యం, కారు నియంత్రణకు నిజమైన పరీక్ష ఉంటు ంది. హైదరాబాద్‌లోని గచ్చిబౌలిలో బౌల్డర్ హిల్స్ గోల్ఫ్ కోర్స్‌లోని కస్టమ్ -బిల్ట్ రేస్ ట్రాక్‌లో ఇది జరుగుతుంది. ఈ కార్యక్రమంలో జిల్లా సిద్దిపేట పట్టణంలోని సత్యసాయి ఆసుపత్రిలో గుండె శస్త్రచికిత్సల కోసం ఆపరేషన్ థియేటర్ సదుపాయం ఏర్పాటుకు నిధులు సేకరించనున్నారు. జూన్ 2 నుంచి నాలుగు వరకు జరిగే ఈవెంట్ వివరాలను మోటార్ స్పోర్ట్స్ క్లబ్ ఆఫ్ ఇండియా ప్రతినిధులు అనుపమ్ రాజ్, విష్ణు వివరించారు. మరిన్ని వివరాల కోసం 91 70931 92469 నెంబర్లో సంప్రదించవచ్చు.

నెలవారీ ప్రయాణికుల ఆదాయంలో రూ.500 కోట్ల మార్కును దాటిన దక్షిణ మధ్య రైల్వే

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

నెలవారీ ప్రయాణికుల విభాగంలో ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.500 కోట్ల మార్కును దక్షిణ మధ్య రైల్వే దాటింది. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేసింది. సరుకు రవాణా విభాగంలో మే నెలలో 12,517 మిలియన్ టన్నుల అత్యధికంగా నమోదు చేసింది. ఈ సందర్భంగా సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ ఈ అత్యుత్తమ విజయానికి ఆపరేటింగ్, కమర్షియల్ టీంలను అభినందించారు.

రెండు కొత్త సూపర్ ఫాస్ట్ లైన్ల సర్వేకు రైల్వేబోర్డు అంగీకారం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలుగు రాష్ట్రాల్లో రెండు కొత్త సూపర్ ఫాస్ట్ రైల్వే లైన్ల సర్వేకు రైల్వే బోర్డు అంగీకారం తెలిపింది. ఈ మేరకు రైల్వే బోర్డు దక్షిణ మధ్య రైల్వేకు లేఖ రాసింది.ఆరు నెలల్లో సర్వే పూర్తిచేయాలని రైల్వేబోర్డు నిర్ణయించింది. విశాఖపట్నం-విజయవాడ-శంషాబాద్, విశాఖపట్నం-విజయవాడ-కర్నూలు మార్గంలో ఈ సర్వే చేపట్టనున్నారు. టెక్నికల్ ఫీజిబిలిటీని ఈ సర్వే ద్వారా నిర్ణయిస్తారు. ఈ మార్గాల్లో గంటకు గరిష్టంగా 220 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించేలా సర్వే రైల్వే లైన్ నిర్మాణానికి అవసరమైన సర్వే చేపట్టనున్నారు. ఈ సర్వే చేపట్టాలని రైల్వే బోర్డును పలుమార్లు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కోరిన సంగతి తెలిసిందే.

వీధి వ్యాపారులకు రుణాల జారీలో తెలంగాణ టాప్

- కేంద్ర మంత్రి చేతుల మీదుగా అవార్డు

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రం వీధి వ్యాపారులకు రుణాలు అందించడం లో పెద్ద రాష్ట్రాల కేటగిరిలో అగ్రభాగాన నిలిచింది. ఈ మేరకు కేంద్ర పట్టణా భివృద్ధి శాఖ మంత్రి హిర్దిప్ సింగ్ గారి పూరి చేతుల మీదిగా తెలంగాణ ప్రభుత్వం తరుపున మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ కార్యదర్శి సుదర్శన్ రెడ్డి, మెప్మా ప్రాజెక్టు మేనేజర్ చైతన్య గారు అవార్డును అందుకున్నారు.

ఈ సందర్భంగా రాష్ట్ర అధికారులను కేంద్ర మంత్రి అభినందించారు. వీధి వ్యాపారు లకు రుణాలు ఇచ్చే పిఎంస్వాన్ నిధి ప్రారంభించి మూడు సంవత్సరాలు అయిన సందర్భంగా గురువారం ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో అవార్డును అందించారు. వీధి వ్యాపారులకు ఇచ్చే రుణాలపై స్టాంప్ డ్యూటీని మినహాయించిన దేశంలోనే మొదటి రాష్ట్రం తెలంగాణ.

ఎంపీ బ్రిజ్ భూషణ్‌ను తక్షణమే అరెస్టు చేయాలి

సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డిజి.నర్సింహారావు, టి.జ్యోతి

- మహిళా రెజ్లర్స్‌కు మద్దతుగా సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ర్యాలీ

నవతెలంగాణ-ముషీరాబాద్

మహిళా రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడిన బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్ సింగ్‌ను తక్షణమే అరెస్టు చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డిజి.నర్సింహారావు, టి.జ్యోతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రెజ్లర్లు చేపట్టిన ఆందోళనకు మద్దతుగా సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా గురువారం నిరసన తెలిపారు. హైదరాబాద్ గోల్కొండ చౌరస్తా నుంచి ఆర్టీసీ క్రాస్ రోడ్ వరకు ప్రదర్శన నిర్వహిం చారు. అనంతరం సీపీఐ(ఎం) నగర కార్యదర్శి వర్గ సభ్యులు కె.నాగలక్ష్మి అధ్యక్షతన జరిగిన సభలో డిజి.నర్సింహారావు, జ్యోతి మాట్లాడారు. మహిళా రెజ్లర్ల న్యాయమైన పోరాటానికి సీపీఐ(ఎం) పూర్తి మద్దతు తెలియజేస్తుందని చెప్పారు. ఎంపీని కాపా డుకునే ప్రయత్నంలో కేంద్ర ప్రభుత్వం.. దేశానికి ఖ్యాతి తెచ్చిన మహిళా రెజ్లర్లతో అవమానకర రీతిలో వ్యవహరిస్తున్నదన్నారు.

వారి ఆందోళనను అణచి వేసేందుకు పూనుకుంటుందని, కేంద్ర ప్రభుత్వ వ్యవహారశైలిని నిరసించాలని రాష్ట్ర ప్రజలకు పిలుపు నిచ్చారు. కె.నాగలక్ష్మి మాట్లాడుతూ .. 40 రోజులు గా ఢిల్లీ వీధుల్లో ఆందోళన చేస్తున్న మహిళా రెజ్లర్లకు న్యాయం జరిగే వరకూ సీపీఐ(ఎం) అండగా నిలుస్తుందన్నారు. సాటి క్రీడాకారులందరూ సంఘీ భావం తెలిపి మద్దతుగా నిలబడాలని విజ్ఞప్తి చేశారు. సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే నంద్యాల నరసింహారెడ్డి, సీపీఐ(ఎం) నగర కార్యదర్శి ఎం.శ్రీనివాస్, నగర కార్యదర్శివర్గ సభ్యులు ఎం.మహేందర్ తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నగర నాయకులు ఎం.శ్రీనివాసరావు, ఎం.వెంకటేష్, కేఎస్ రాజన్న, జి.నరేష్, ఎన్.మారన్న, సి.మల్లేష్ ఆర్.వెంకటేష్, జి.కిరణ్, అశోక్, ఎం.అజయ్ బాబు, ఆర్.వాణి, జె.కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

హిమాయత్‌నగర్‌లోని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యాలయం నుంచి ర్యాలీగా వెళ్లి నారాయణగూడ ఫ్లైఓవర్ వద్దన కేంద్ర ప్రభుత్వం దిష్టిబొమ్మ దహనం చేశారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే ఎంపీ బ్రిజ్ భూషన్ శరణ్ సింగ్‌ను పార్లమెంటు సభ్యత్వం నుంచి అనర్హుడిగా ప్రకటించాలని నాయకులు డిమాండ్ చేశారు ఏఐటీయూసీ జాతీయ నాయకులు బి.వి.విజయలక్ష్మి, వి.యస్.బోస్, ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు యం.డి.యూసుఫ్, ప్రధాన కార్యదర్శి ఎస్.బాల్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రం అప్పుల పాలు : వైఎస్ షర్మిల

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా సీఎం కేసీఆర్ మార్చారని వైఎస్ఆర్‌టీపీ అధ్యక్షులు వైఎస్ షర్మిల విమర్శించారు. గురువారం గన్‌పార్క్ వద్ద అమర వీరుల స్థూపానికి ఆమె నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీఎంకు 10 ప్రశ్నలను సందించారు. దశాబ్ది ఉత్సవాలు చేసే ముందు ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. తొమ్మిదేండ్లుగా రాష్ట్ర ప్రజలను కేసీఆర్ మోసం చేస్తున్నారని విమర్శించారు.రూ.4.5లక్షల కోట్ల అప్పులు చేసి ప్రతి ఒక్కరి నెత్తిపైనా లక్షన్నర అప్పు చేశారని తెలిపారు.

ఫారం నెం.ఐఎన్‌సి-25A

పబ్లిక్ కంపెనీ నుండి ప్రైవేట్ కంపెనీలోకి మార్పుల కొరకు ప్రకటన
రీజినల్ డైరెక్టర్, సౌత్ ఈస్ట్ రీజియన్ (ఎస్ఇఆర్), హైదరాబాద్ కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వశాఖ (ఎంసిఏ) వారి సమక్షంలో
కంపెనీల చట్టం, 2013, కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 14 మరియు కంపెనీస్ (ఇన్‌కార్పొరేషన్) రూల్స్, 2014 యొక్క రూల్ 41 విషయంలో
మరియు

మెసర్స్ హెటెరో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సెజ్ లిమిటెడ్,
CIN: U45200TG2006PLC049668, దీని రిజిస్టర్డు ఆఫీసు: 7-2-ఏ2, హెటెరో కార్పొరేట్ ఇండస్ట్రీస్ ఎస్టేట్, సనత్‌నగర్, హైదరాబాద్-500018, తెలంగాణ, ఇండియా వద్ద కలిగియున్న విషయంలో **(దరఖాస్తుదారు).**

ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి ప్రకటన ఇవ్వడమేమనగా, సదరు మార్పిడికి సంబంధించి కంపెనీ ప్రభావం ఇచ్చుటకు వీలు కల్పించేందుకు **25 మే, 2023**న నిర్వహించబడిన అసాధారణ సర్వసభ్య సమావేశంలో ఆమోదించిన ప్రత్యేక తీర్మానం యొక్క నియమాలను అనుసరించి ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలోకి మార్పిడి చేయాలనే ఉద్దేశ్యంతో మరియు పైచెప్పిన రూల్స్‌తో చదవగల కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 14 క్రింద కేంద్ర ప్రభుత్వం వారికి కంపెనీ దరఖాస్తు చేయుటకు ఉద్దేశిస్తున్నది.

కంపెనీ యొక్క ప్రతిపాదిత మార్పు/ స్టేటస్‌కు సంబంధించి ప్రభావితం అయ్యే అవకాశంఉన్న ఎవరైనా వ్యక్తి, అతని ఆసక్తి స్వభావం మరియు అభ్యంతరాలకుగల కారణాలను చూపుతూ అఫిడవిట్ మద్దతు ద్వారా అతని ఆక్షేపణలను పైన పేర్కొన్న చిరునామా వద్ద దరఖాస్తుదారైన కంపెనీకి దీని రిజిస్టర్డు ఆఫీసు వద్ద ఒక కాపీతో ఈ ప్రకటన ప్రచురణ తేదీ నుండి పద్నాలుగు రోజుల్లోగా సంబంధిత రీజినల్ డైరెక్టర్, ఎస్ఇఆర్ ఎంసిఏ, 3వ అంతస్తు, కార్పొరేట్ భవన్, బండ్లగూడ, నాగోల్, తట్టిఅన్నారం గ్రామం, హయాత్‌నగర్ మండలం, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్-500068, తెలంగాణ వారికి రిజిస్టర్డు పోస్టు ద్వారా పంపవచ్చును లేదా డెలివరీ చేయవచ్చును.

హెటెరో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సెజ్ లిమిటెడ్
సం/-
డా.కె.రత్నాకర్ రెడ్డి, డైరెక్టర్ (డిఐఎన్: 00211510)
7-2-ఏ2, హెటెరో కార్పొరేట్ ఇండస్ట్రీయల్ ఎస్టేట్, సనత్‌నగర్, హైదరాబాద్-500018, తెలంగాణ, ఇండియా

తేది: 01-06-2023
ప్రదేశం: హైదరాబాద్

KVB కరూర్ వైశ్యా బ్యాంక్
బంగారునగల వేలం ప్రకటన

మా బ్యాంకు శాఖలయందు ఈ దిగువ ఉదహరించిన వ్యక్తులు వారి తాలూకు బంగారు నగలు తాకట్టు పెట్టి ఋణము పొందియున్నారు. లోన్ దరఖాస్తులో సూచించిన చిరునామాకు నోటీసులు పంపించినా ఋణము తిరిగి చెల్లించనందువల్ల అభరణములను క్రింద కనబరిచిన బ్రాంచి అవరణములో తేది: 15.06.2023, మ॥ 3.00 గం॥లకు వేలం వేయబడును

ఎస్ ఆర్ నగర్ బ్రాంచ్ : 40, శ్రీనివాస నగర్, సంజీవ రెడ్డి నగర్, హైదరాబాద్, తెలంగాణ - 500038.

క్ర సం.	ఖాతాదారుని పేరు మరియు చిరునామా	బంగారం గ్రాములలో	రిజర్వు ధర	ధరావత్తు
1	మల్లిక నల్లబోతుల, 8-3-228/646/1, రహమత్ నగర్ యూసఫ్‌గూడ, హైదరాబాద్, తెలంగాణ-500045	స్థూల. 59.00	రూ. 269000/-	రూ. 26900/-

ముఖ్యమైన నియమ నిబంధనలు: 1) పైన తెలిపిన ఋణగ్రహీతకు జారీ నోటీసులు అవి ఏకారణము చేతనైననూ తిరిగి వచ్చినచో వీనిని తిఖరీ నోటీస్‌గా భావించవలెను. 2). ఒక వేళ ఋణగ్రహీత మరణించినచో వారి వారసులకు కూడా ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది. 3). ధరావత్తును బ్యాంకు వారు వేలం తేది మ॥2.00 గం॥ల వరకు మీత్రమే స్వీకరించబడును. 4). విజయవంతమైనవి పాటదారుడు వేలం తేది 15.06.2023 మ॥3.00 గం॥లలోధరావత్తు మినహా మిగిలిన మొత్తమును చెల్లించి, నగలను సొంత బాధ్యత వహించి పొందవలెను. 5). నగల నాణ్యతను పాటకు ముందుగానే పాటదారుడు సరిచూసుకోవలెను. అందుకు బ్యాంకు బాధ్యత వహించజాలదు. 6). ఏవిధమైన ముందస్తు ప్రకటన లేకుండా వేలమును పాక్షికముగాను, మొత్తంగాను రద్దు చేయుటకు అధికారము బ్యాంకుకు కలదు. 7). పాటదారుడు సరైన గుర్తింపు కార్డు మరియు చిరునామా రుజువులను ప్రధమంగా బాఖలు చేయుట తప్పనిసరి. 8). ఇతర ముఖ్య నియమ నిబంధనల కొరకు బ్రాంచి నందు సంప్రదించగలరు. 9). అభరణాల అమ్మకంపై GST వర్తించును. సంప్రదించండి: 040-29557907/08

తేది : 01.06.2023, స్థలం : హైదరాబాద్ Sd/- బ్రాంచి మేనేజర్

నియోజకవర్గాల పునర్విభజనతో దక్షిణాదికి నష్టం

- 11న కొత్తగూడెంలో ప్రజాగర్జన సభ
- పార్లమెంటు ఎన్నికల నాటికి లౌకిక పార్టీలన్నీ ఏకతాటిపైకి రావాలి : సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

దేశంలో నియోజకవర్గాల పునర్విభజనతో దక్షిణాది రాష్ట్రాలు తీవ్రంగా నష్టపోతాయని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు చెప్పారు. క్రమశిక్షణ, జనాభా నియంత్రణ, చదువులో పురోగతి, ఇతర అభ్యుదయ చర్యలుండడంతో తక్కువ సీట్లు పెరుగుతాయని వివరించారు. ఉత్తరాదిలో ఎక్కువ జనాభా కారణంగా ఎక్కువ లోక్‌సభ స్థానాలు పెరుగుతాయన్నారు. ఈ వివక్షతో అసంతృప్తి పెరిగి దక్షిణ భారతదేశం డిమాండ్ వచ్చే ప్రమాదముందన్నారు. సహేతుకమైన రీతిలో లోక్‌సభ స్థానాల పునర్విభజన జరగాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. గురువారంహైదరాబాద్‌లోని మఖ్దూం భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అనివార్య పరిస్థితుల్లో 'సిపిఐ ప్రజా గర్జన' సభ తేదీని మార్చామని అన్నారు. ఈనెల నాలుగో తేదీకి బదులుగా 11న కొత్తగూడెంలో లక్ష మందితో సభను నిర్వహిస్తామని చెప్పారు. సింగరేణి యాజమాన్యం వైఖరితోనే తేదీని మార్చాల్సి వచ్చిందన్నారు. ప్రభుత్వ పెద్దలు చెప్పినా మార్చాలంటూ ఒత్తిడి తెచ్చారని, ఇది అప్రజాస్వామికమని విమర్శించారు. బీజేపీకి వ్యతిరేకంగా పార్లమెంటు ఎన్నికల నాటికి లౌకిక, ప్రజాతంత్ర పార్టీలన్నీ ఏకతాటిపైకి రావాలని కోరారు. జాతీయ స్థాయిలో నితీష్‌కుమార్, మమతా బెనర్జీ, కేజ్రీవాల్, అఖిలేష్ యాదవ్, తేజస్వీ యాదవ్ ఆ దిశగా ప్రయత్నాలు చేస్తున్నారని చెప్పారు. ఉద్యమాలు చేస్తున్న వారితో సీఎం కేసీఆర్ మాట్లాడాలని సూచించారు. వారిని పిలిచి బాధలు విని వాటిని పరిష్కరించాలని కోరారు. పోడు పట్టా లిస్తామనడం మంచిదేనని, అసెంబ్లీలో సీఎం కేసీఆర్ ప్రకటించి నట్టుగా 11 లక్షల ఎకరాలకు ఇస్తా మని చెప్పి ఇప్పుడు నాలుగు లక్షల పరిమితం చేయడం సరైంది కాద న్నారు. ఆర్టీసీ, సింగరేణిలో కార్మిక సంఘ ఎన్నికలను నిర్వహించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా శుక్రవారం తెలంగాణ అవతరణ దినోత్స వాలను తమ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తామన్నారు. రాజ దండం ద్వారా దేశంలో రాచరిక, భూస్వామ్య వ్యవస్థను ప్రవేశ పెడ తారా?అని ప్రధాని మోడీని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పశ్య పద్మ, టి శ్రీనివాసరావు, కలవేన శంకర్ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి గురుకుల విద్యార్థులకు చెస్ టోర్నమెంట్

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

గురుకుల విద్యార్థులకు శుక్రవారం నుంచి మూడు రోజులపాటు చెస్ టోర్నమెంటు నిర్వహిస్తున్నట్టు తెలంగాణ గురుకులాల విద్యా సంస్థల కార్యదర్శి రోనాల్డ్ రాస్ పేర్కొన్నారు. వర్ధమాన చెస్ క్రీడాకారులకు తగిన వేదికను అందించడానికి, వారి రేటింగ్ మెరుగుపరచుకోవడానికి మరియు ఉత్తమ రేటింగ్ పొందిన ఆటగాళ్లతో ఆడే అవకాశాన్ని కల్పించడానికి ఈ టోర్నమెంట్‌ని నిర్వహిస్తున్నారు. ఈ టోర్నీ 3 రోజుల పాటు జరగనుంది. రోజూ 3 రౌండ్లు ఈ టోర్నమెంట్ 693 క్రీడాకారులు పాల్గొంటారు. ప్రైజ్ మనీగా మొత్తం రూ. 4,99,999 నగదు 113 నగదు పురస్కారాలు విజేతల కు 105 ట్రోఫీలు పంపిణీ చేయనున్నారు. ఈ టోర్నీలో మొత్తం 693 మంది పైబడిన క్రీడాకారులు పాల్గొననున్నారు.

ఫారమ్ నం. ఆర్ఎస్‌సి- 4

(రూల్ 3 (3) ప్రకారం)
హైదరాబాద్-తెలంగాణలోని నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ బెంచ్ ముందు
కంపెనీ పిటిషన్ నం. 26 ఆఫ్ 2023
రోబో సిలికాన్ ప్రైవేట్ లిమిటెడ్ - దరఖాస్తుదారు

నోటీసు ప్రచురణ

పై కంపెనీ షేర్ క్యాపిటల్ తగ్గింపును నిర్ధారించడం కోసం సెక్యూరిటీల ప్రీమియంలోని బ్యాలెన్స్‌లో కొంత భాగం 27 మార్చి 2023న జరిగిన సమావేశంలో డైరెక్టర్ల బోర్డు మరియు 18 ఏప్రిల్ 2023న జరిగిన అదనపు సాధారణ సమావేశంలో ఈక్విటీ వాటాదారులు ఆమోదించినట్లుగా లాభ నష్టాల ఖాతా డెబిట్ బ్యాలెన్స్‌పై (అంటే, సంవత్స రాలుగా పేరుకుపోయిన నష్టాలు) 135,35,33,029/- (నూట ముప్పైఐదు కోట్ల ముప్పై ఐదు లక్షల ముప్పైమూడు వేల ఇరవై తొమ్మిది రూపాయలు మాత్రమే) నుండి 31 మార్చి 2022 నాటికి రూ.117,86,98,600/- (నూట పదిహేడు కోట్ల ఎనభైఆరు లక్షల తొంభై ఎనిమిది వేల ఆరు వందలు మాత్రమే) మరియు 31 మార్చి 2022 నాటికి రూ.117,86,98,600/- (నూట పదిహేడు కోట్ల ఎనభైఆరు లక్షల తొంభై ఎనిమిది వేల ఆరు వందలు మాత్రమే) ల మొత్తానికి గాను సంచిత నష్టాల యొక్క 100% సెట్-ఆఫ్‌ను ఉపయోగించడం ద్వారా 2023 మే 23వ తేదీన హైదరాబాద్‌లోని నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ - బెంచ్‌కు దరఖాస్తు సమర్పించినట్లు ఈ నోటీసు పరిగణలోకి తీసుకోవచ్చు.

ఈ నోటీసులు వ్యక్తిగత రుణదాతలకు జారీ చేయడమైనది. కంపెనీ 2023 ఏప్రిల్ 30వ తేదీన రూపొందించిన రుణదాతల జాబితా ఈ నోటీసు తేదీ నుండి మూడు నెలల పాటు అన్ని పని దినాలలో ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు తనిఖీ కోసం కంపెనీ రిజిస్టర్డ్ కార్యాలయంలో అందుబాటులో ఉంటుంది.

కంపెనీకి చెందిన ఎవరైనా రుణదాత దరఖాస్తుపై లేదా రుణదాతల జాబితాలోని వివరాలపై ఏదైనా అభ్యంతరం కలిగి ఉంటే, దానిని (సహాయక పత్రాలతో పాటు) మరియు అతని పేరు, చిరునామా మరియు ఏదైనా ఉంటే అతని అధీకృత ప్రతినిధి పేరు మరియు చిరునామా గురించిన వివరాలను ఈ నోటీసు తేదీ నుంచి మూడు నెలల్లోపు నం.402, 4వ అంతస్తు, శ్రీ దుర్గా టవర్స్ రోడ్ నెం.10, బంజారాహిల్స్, హైదరాబాద్- 500034, తెలంగాణ నందు గల కంపెనీ యొక్క రిజిస్టర్డ్ కార్యాలయంలో దిగువ సంతకందారుకు పంపవలెను.

పైన పేర్కొన్న సమయంలో ఎటువంటి అభ్యంతరం స్వీకరించనట్లయితే కంపెనీ షేర్ క్యాపిటల్‌ను తగ్గించడానికి పై పిటిషన్‌లో ఉన్న అన్ని ప్రొసీడింగ్‌లలో రుణదాతల జాబితాలోని నమోదులు సరైనవిగా పరిగణించబడతాయి.

2023 సెప్టెంబర్ 8వ తేదీ శుక్రవారం విచారణకు నిర్ణయించబడిందని, దీనిపై ట్రిబ్యునల్ దరఖాస్తును విచారించవచ్చని కూడా గమనించవచ్చు. ఒకవేళ ఎవరైనా రుణదాత విచారణకు హాజరు కావాలని భావించినట్లయితే, వారు తన అభ్యంతరాలు ఏవైనా ఉంటే, వాటితో పాటు అభ్యర్థన సమర్పించాలి.

సం/-
(కృష్ణమోహన్ వేమవరపు)
డైరెక్టర్ & సీఇఒ

ఆవిర్భవిస్తున్న బహుళ ధ్రువ ప్రపంచం!

నెల్లూరు నరసింహారావు

అమెరికా ఆధిపత్యంలోని ఏకధ్రువ ప్రపంచాన్ని మార్చి మరింత సమతౌల్యంగల ప్రపంచం కోసం సోవియట్ పతనానంతరమే ప్రయత్నాలు మొదల య్యాయి. ఒకవైపు ఐక్యరాజ్య సమితి మౌలిక పాత్ర ను నిర్వహించేలా చేయటం, మరోవైపు ప్రధాన ప్రాబల్య రాజ్యాల సార్వభౌమత్వాన్ని బలోపేతం చేయటం పై ఈ బహుళ ధ్రువ ప్రపంచ ఆవిర్భావం ఆధార పడింది. ఈ బహుళ ధ్రువత్వ భావన భారతదేశం, చైనాలను వంటి పెద్ద దేశాలను బాగా ఆకర్షించింది.

బహుళ ధ్రువ ప్రపంచ సాధ్యతను పశ్చిమ దేశాల నిష్ణాతులు కూడా కొట్టి పారేయలేదు. ఇది మెల్ల మెల్లగా భావి ప్రపంచ క్రమం(వరల్డ్ ఆర్డర్) ధ్రుశ్యంగా ఆవిర్భవిస్తోంది. ఈ లోపు ప్రపంచ వాస్తవికత వేగంగా మారుతోంది. అంతర్జాతీయ సంబంధాలలోని వివిధ రంగాలలో వివిధ స్థాయిల్లో పరిస్థితులు మారుతున్నాయి. మనం చూస్తున్నది అసమ ప్రగతి. ప్రపంచంలోని వివిధ ప్రాంతాలలో సంభవిస్తున్న మార్పుల వేగంలో వున్న తేడాలవల్ల ఘర్షణలు, ప్రతిఘటనలు తలెత్తుతున్నాయి. కొంతవరకైనా ఈ పరిణామాన్ని అర్థం చేసుకోగలగాలంటే దీన్ని నియంత్రించే కారకాలను, దీని గతిశీలతను పరిగణనలోకి తీసుకోవలసిన అవసరం ఉంటుంది.

అంతర్జాతీ సంబంధాల అధ్యయనంలో ధ్రువత్వ భావన 1970వ దశకం చివరి నుంచి ఉంది. ఈ రంగంలో నయా వాస్తవిక వాదాన్ని ప్రవేశపెట్టిన అమెరికన్ రాజకీయ శాస్త్రవేత్త, కెన్నెత్ వాల్ట్జ్ సైద్ధాంతిక రచనలలో ధ్రువత్వ భావన ప్రాచుర్యం పొందింది. ఇదే భావన స్ట్రక్చరల్, సిస్టెమిక్ సిద్ధాంతంగా సోవియట్ యూనియన్ లో, ఆ తరువాత రష్యాలో అభివృద్ధి చెందింది. అంతర్జాతీయ యవనికపైన ప్రభుత్వాల చర్యలు పూర్తిగా తమతమ ప్రయోజనాలకు అనుగుణంగా కాకుండా వర్తమాన ప్రపంచ క్రమ నిర్మాణాన్నిబట్టి ఉంటాయని నయావాస్తవిక వాదులు వాదిస్తారు. అలా జాతీయ ప్రయోజనాల, వ్యూహాల స్వరూపాన్ని ఈ ప్రపంచ క్రమం నిర్ణయిస్తుంది. ప్రాబల్య రాజ్యాల మధ్య పలుకుబడి పంపకంగా ఈ ప్రపంచ క్రమాన్ని నిర్వచించవచ్చు. ఈ నిర్వచనం ఆధారంగా అంతర్జాతీయ వ్యవస్థ నిర్మాణాలను వర్గీకరించవచ్చు.

ఏక ధ్రువ ప్రపంచంలో ఒకే ఒక దేశం ప్రాబల్య రాజ్యంగా ఉంటుంది. ఇందుకు ఉదాహరణగా సోవియట్ యూనియన్ పతనం తరువాత 1990లో అమెరికా ఆధిపత్యం చెలాయించటాన్ని చూపవచ్చు. ద్విధ్రువ ప్రపంచంలో పోటీపడుతున్న రెండు బలమైన దేశాల వెనుక సాపేక్షంగా బలహీన దేశాలు ఉండటం జరుగుతుంది. ప్రచ్ఛన్న యుద్ధ కాలంలో అమెరికా, సోవియట్ యూనియన్లు ఈ స్థితిని ప్రతిబింబించాయి. మనం చేరుకోనున్న బహుళ ధ్రువ ప్రపంచంలో ప్రాబల్యం వివిధ ప్రధాన దేశాలలోను, కూటములోను నిక్షిప్తమై ఉంటుంది. బహుళత్వ నిర్మాణం అత్యంత వ్యూహాత్మక వైవిధ్యాన్ని అనుమతిస్తుం ది.

వర్తమాన ప్రపంచ క్రమంలో దేశాలకు సైనిక సామర్థ్యం ఒక్కటే ఆయుధం కాదు. ప్రపంచం సైనికంగా కొంతవరకు బహుళ ధ్రువంగా ఉన్న ప్పటికీ ఇతర రంగాలలో సామర్థ్యాలు భిన్నంగా ఉన్నాయి. గ్లోబల్ ఫైనాన్స్ లో చెల్లింపుల సాధనం గాను, రిజర్వ్ కరెన్సీగాను అమెరికన్ డాలర్, అమెరి కన్ బ్యాంకులు ఆధిపత్య పాత్రను పోషిస్తున్నాయి. చరిత్రలో ఎన్నడూ జరగని విధంగా రష్యాపై విధించిన ఆర్థిక ఆంక్షలవల్ల సెటిల్ మెంట్ల సాధనాలు మారిపోతు న్నాయి. రష్యాపైన విధించిన ఆంక్షలు ప్రపంచ దేశాలను ముఖ్యంగా పశ్చిమ దేశాల పలుకుబడిలోలేని దేశాలను ఆలోచింపజేస్తున్నాయి. ఈ దేశాలు తమ ఆర్థిక వ్యవస్థలను అమెరికా డాలర్‌కు దూరం జరుపుతున్నాయి. దీనిలో చైనా ప్రధాన పాత్రను పోషిస్తోంది.

అలాగే ప్రపంచ సాంకేతిక సామర్థ్యంపై పశ్చిమ దేశాల ఆధిపత్యం దాదాపు యధాతథంగా ఉంది. ఈ రంగంలో చైనా గణనీయమైన విజయాలు సాధించినప్పటికీ పశ్చిమ దేశాల లైసెన్సులు, సాంకేతికత, ముఖ్య విడిభాగాలు, ఉత్పత్తులు గ్లోబల్ సరఫరా చైన్లలో ఇంకా అంతర్భాగంగా ఉన్నాయి.

పోటీ విపరీతం గా వున్న రంగాలలో డిజిటల్ స్పేస్ కూడా ముఖ్య మైనదే. గ్లోబల్ డిజిటల్ సర్వీస్ నెట్ వర్క్స్ మీద పశ్చిమ దేశాల పట్టు ఇంకా చాలా బలంగా ఉంది. ఈ విషయంలో చైనా చాలా ముందే మేల్కొని తన స్వంత డిజిటల్ ఇకో సిస్టమ్ ను అభివృద్ధి చేసు కుంది. ప్రస్తుతం చైనా, రష్యాలు మూడవ ప్రపంచ దేశాలకు "డిజిటల్ సార్వభౌమత్వాన్ని" అందించే సాంకేతికతను సరఫరా చేస్తున్నాయి.

ఇలా వివిధ అవాంతరాల మధ్య వర్తమాన ప్రపంచ క్రమం ఏక ధ్రువత్వం నుంచి బహుళ ధ్రువత్వంవైపు పయనిస్తోంది.

ఉక్రెయిన్ యుద్ధాన్ని నాటో-రష్యా య